క్లుప్తంగా

వర్షాలకు నేల కూలిన ఇల్లు

ములుగు: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు పట్టణ కేంద్రంలోని గొల్లవాడలో ముప్పిడోజు వెంకటయ్య ఇల్లు కూలి పోయి పూర్తిగా ధ్వసమైంది. తహసీల్దార్ ఆదేశాల మేరకు కూలిన ఇల్లును ఆర్ఐ విజేందర్, జూనియర్ అసిస్టెంట్ మహేష్ పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందించే విధంగా చూస్తామన్నారు.

వన భోజనాలు

గణపురం: మండలంలోని లక్ష్మారెడ్డిపల్లె గ్రామస్తులు గురువారం (కీడు వంట) వన భోజనాలకు వెళ్లారు. గ్రామంలో అందరు పాడి పంటలు, ఆయురాగ్యోలతో ఉండాలని గ్రామస్తులు ఉదయాన్నే కల్లాపు, ముగ్గులు వేయకుండా ఊరి చివరకు వంటలకు వెళ్లారు. అక్కడే వంటలు చేసుకొని తిరిగి ఇంటి ముఖం పట్టారు.

ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

గోవిందరావుపేట: గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులతో గురువారం పస్రా పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కమలాకర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు అందరూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఐకమత్యంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి మతపరమైన గొడవలు, ఇతరత్రా సంఘర్షణలు కాంకుడా చూసుకోవాలని తెలిపారు. అనంతరం భారీ వర్షాలకు పస్రా మేడారం రహదారిపై చెట్లు నేలకూలడంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిన విషయం తెలుసుకున్న ఎస్సై కమలాకర్ చెట్లను తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

ఆర్థిక సాయం



మంగపేట: మండల కేంద్రం పరిధిలోని పొదుమూరుకు చెందిన దాగం సత్యంకు చెందిన ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయింది. దీంతో బాధితుడిని ఏటూరునాగారం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు గురువారం పరామర్శించి రూ.10,000ల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల రాంచందర్, గౌరవ సలహాదారు దడిగల సమ్మయ్య, మండల అధ్యక్షుడు దడిగల సత్యం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వెన్ను నొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య


మధుకర్ (ఫైల్)

మంగపేట: వెన్ను నొప్పి భరించలేక మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన లగ్గ మధుకర్ (27) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మధుకర్ కొద్ది సంవత్సరాల నుంచి వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో నొప్పి భరించలేక బుధవారం తెల్లవారుజామున గడ్డి మందు తాగి అస్వస్థతకు గురయ్యాడు. జ్వరంతో అస్వస్థతకు గురయ్యాడనే అనుమానంతో తల్లి పద్మ ఏటూరునాగారంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లింది. తాను గడ్డి మందు తాగినట్లు చెప్పడంతో వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎంలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

ఆలయ ధర్మకర్త మృతి


రంగరాజు(ఫైల్)

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థపక ధర్మకర్త ఎస్ఆర్ఆర్ రంగరాజు అనారోగ్యంతో బుధవారం రాత్రి హైదరబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. రంగరాజు మృతదేహాన్ని గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసానికి తీసుకువచ్చారు. గ్రామస్తులు, నాయకులు మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

పిడుగుపాటుకు ఆవు..

ఏటూరునాగారం: మండలంలోని శివాపురం పంచాయతీ పరిధిలోని లింగాపూర్ గ్రామానికి మడకం పోషయ్యకు చెందిన ఆవు బుధవారం రాత్రి పిడుగుపాటుకు మృతి చెందింది. బాధితుడు ఫిర్యాదు మేరకు చిన్నబోయినపల్లి పశు వైద్యాధికారి పవన్‌కుమార్ పంచానామా నిర్వహించి వివరాలను సేకరించారు. ఆవు విలువ రూ.50వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మంగపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లిరాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించరు. రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు బానోతు బాలాజీ అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వాగొడ్డుగూడెం టీడబ్ల్యూ జీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు, అమ్మ ఆదర్శకమిటీ సభ్యులు, యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రలలోని శ్రీ వైష్ణవి ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రావుల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, కొమరం మాధవరావు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని చిన్నబోయినపల్లి ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని చిన్నబోయినపల్లిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులఅర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో పాఠశాల డిప్యూటీ వార్డెన్ రాజారామ్, ఉపాధ్యాయులు లక్కు, పాపారావు, బుచ్చయ్య, సతీష్, సత్యనారాయణ, బానోత్ శ్రీనివాస్, రంజిత్, నాగరాజు, వెంకటేష్, రమేష్, బాబురావు, నర్సింగరావు, కిరణ్ పాల్గొన్నారు.


రాజుపేటలో ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని పీఏసీఎస్ పంక్షన్‌హాల్‌లో గురువారం ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం, వాజేడు మండలాల్లోని ఉపాధ్యాయులను ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు నర్సింహామూర్తి సన్మానించారు. ఉపాధ్యాయులు కృష్ణబాబు, సంతోష్, సూర్యనారాయణ, పరమేశ్వరావు, బొగ్గుల లక్ష్మయ్య, చిరంజీవి, రమేశ్, ఇందిర, జీవనజ్యోతి, జయశ్రీ తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి భావిభారత పౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు.


ఏటూరునాగారం: రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేస్తున్న నాగేశ్వర్‌రావు


వాగొడ్డుగూడెంలో..



మంగపేటలో..


వెంకటాపురం(కె)లో..

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


ఏటూరునాగారం: అవగాహన కల్పిస్తున్న టీచర్ పద్మలత


వెంకటాపురం(కె)లో..

ఏటూరునాగారం: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్‌వాడీ టీచర్ పద్మలత తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని గొల్లవాడ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్షం కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై బాలింతలు,గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు సరైన పోషణ తీసుకుంటేనే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా పుడుతారన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వసంత, మమత, అఖిల, శైలజ, సుస్మిత, రజిత, గాయత్రి, అనూషతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని నేలారిపేట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంగన్ వాడీ కేంద్రంలో పోషణమాసంపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ముత్తమ్మ అంగన్‌వాడీ టీచర్లకు పోషణ మాసంలో సామాజిక వేడుకలు, ర్యాలీలు, గృహ సందర్శనాలు తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, నాగలక్ష్మి, సరస్వతి తదితరులు ఉన్నారు.

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

మంగపేట: మండలంలోని రైతులు వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ గుర్రాల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని గురువారం బోరునర్సాపురంలో నిర్వహించారు. 05 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన విద్యుత్ మోటారుకు 02 కేవీఆర్ కెపాసిటర్‌ను బిగించుకోవాలన్నారు. కెపాసిటర్లను అమర్చుకోవడం వలన లోఓల్టేజీ సమస్య ఉండటకుండా ఆయా ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలోని రైతులందరికి సక్రమంగా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో సబ్‌ఇంజనీర్ అఖిల, లైన ఇన్స్‌పెక్టర్ మధు, జేఎల్‌ఎం కమలాకర్ పాల్గొన్నారు.


పొలంబాట కార్యక్రమంలో అధికారులు

నిందితులను కఠినంగా శిక్షించాలి


ఏటూరునాగారం: జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు


వెంకటాపురం(కె): మాట్లాడుతున్న సతీశ్

ఏటూరునాగారం: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నామవరపు విజయలక్ష్మి అన్నారు. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆసీఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆదివాసీ మహిళాపై జరిగిన అత్యాచారానికి నిరసనగా గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మంత్రి సీతక్క నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండేపల్లి సత్యం మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ మహిళల భద్రత కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాడిచర్ల రాజశేఖర్, నాయకులు బర్తపురం నరేష్, మల్లెల రాంబాబు, పలక గంగా, వావిలాల జనార్ధన్, లోడె శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, పల్లా బుచ్చయ్య, ఈక మహాలక్ష్మి, గడ్డం సత్యం, వినుకోళ్ల చక్రవర్తి, పల్నాటి సతీస్, డ్యాగల సలేందర్ పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

వెంకటాపురం(కె): జైనూరులో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైనూరులో ఆదివాసీ మహిళపై రెండు రోజుల క్రితం అత్యాచారం చేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జైనూరులో చేపట్టిన రేపటి బంద్‌కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ మద్దతు తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణబాబు, సతీష్, శంకర్, అశోక్, నాగరాజు శిరీష, మంజుల తదితరులు ఉన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

వాజేడు: ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని వాజేడు, పేరూరు వైద్యాదాకారులు గ్యనస, రహిల్ అన్నారు. వాజేడు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని బ్జినినే పల్లి, బొల్లార, మొరుమూరు, చిన్న గొళ్లగూడెం, రాంపురం గ్రామాల్లో గురువారం వైద్య శిబిరాలను నిర్వహించారు. ప్రజలను పరీక్షించి మందులను అందించారు. ఈ కార్య క్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశలు పాగ్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని చింతగూడెంలోని గొత్తికోయగూడెంలో, బుట్టాయిగూడెం, చిట్యాల గ్రామాల్లో వైద్యులు అభినవ్ ఆధ్వర్యంలో డాక్టర్ ఉషారాణి, ఎంసీహెచ్ డాక్టర్ గిరి గురువారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎన్‌ఎంలు కవిత, మంజువాణీ, ఊర్మిల, ఆశవర్కర్లు పాల్గొన్నారు

ఏటూరునాగారం: మండలంలోని దొడ్ల కొత్తూరు గ్రామంలో వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించినట్లు కొండాయి వైద్యాధికారి ప్రణీత్‌కుమార్ తెలిపారు. అనంతరం ఇంటింటా సర్వేలు చేపట్టి 48 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశామన్నారు. పరిశుభ్రతగా ఉండాలని, ప్రజలకు వేడి చేసిన నీరు కాచి తాగాలని సూచనలు చేశారు. నీరు నిల్వ ఉన్న చోట డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఆశవర్కర్లు సునీత పాల్గొన్నారు.

కోయగూడ ఎల్లాపురం గ్రామంలో..

మండలంలోని కోయగూడ ఎల్లాపురం గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రెడ్డిలక్ష్మినారాయణ ఆధ్వర్యంలో రాంగనర్, లంబాడీతండా గ్రామ ప్రజల కోసం క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యురాలు చాముండేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలుబాబు, ఆశ కార్యకర్త హేమలత పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున, బ్రాహ్మణపల్లి వైద్యాధికారి నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో వేర్వేరుగా గురువారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అదే విధంగా బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ పరిధిలోని పెరకలకుంట, చింతకుంట గ్రామాల్లో వైద్యాధికారి నిఖిల్‌కుమార్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల గురించి, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



మంగపేట: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి యమున


చింతకుంటలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి నిఖిల్‌కుమార్


ఏటూరునాగారం: పరీక్షలు చేస్తున్న వైద్యుడు ప్రణీత్‌కుమార్


రాంనగర్‌లో..


కన్నాయిగూడెంలో..


వాజేడులో..

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

ఏటూరునాగారం: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఏటూరునాగారంలోని ఆకులవారిగణపురానికి చెందిన గిరిజన బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతికి ఘనంగా సన్మానం చేశారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్లో ఏర్పాటు చేసిన ఆయా పాఠశాలల సన్మాన సభ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా ప్రధానోపాధ్యాయులు రేవతికి ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో కూడా పాఠశాల నుంచి అధిక ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు వన్నె తేవాలని పీఓ కోరారు. అనంతరం అధిక ఉత్తీర్ణతకు కృషి చేసిన అందుకుగాను పాఠశాల ఉపాధ్యాయులు చెంచయ్య, ప్రవంతి, శ్యామలత, చంద్రకళ, సుశీల, సమ్మయ్య, రామ్మూర్తిలను సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. సన్మాన కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్లు పోచం, ఎర్రయ్యలు తదితరులు పాల్గొన్నారు.


రేవతిని సన్మానిస్తున్న పీఓ చిత్రామిశ్రా

నిత్యావసర సరుకుల పంపిణీ


సరుకులు పంపిణీ చేస్తున్న అధికారులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని కొండపర్తి గ్రామంలోని వరద బాధిత కుటుంబాలకు ప్రజా నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, కలెక్టర్ సహకారంతో ప్రజా నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామంలోని బాధిత కుటుంబాలకు కూరగాయలు సరుకులు తహసీల్దార్ రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడారం జాతర చైర్మన్ అరెం లచ్చుపటేల్, ప్రజా నేస్త ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, ఉపాధ్యక్షుడు మాడిశెట్టి ప్రకాశ్, సతీష్, తడక శ్రీధర్, బల్ల ప్రతాప్, వినయ్, శ్రీను, రాజమౌళి పాల్గొన్నారు.

రోడ్డుపై పడిన చెట్ల తొలగింపు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని సూరవీడు గ్రామ సమీపంలోని ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డుకు అడ్డంగా చెట్లు పడటంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా, గురువారం ఉదయం వెంకటాపురం సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు ఉన్నారు.


రోడ్డుపై ఉన్న చెట్లను తొలగిస్తున్న పోలీసులు

పేకాట శిబిరంపై దాడి



ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని బీరెల్లి గ్రామంలో పేకాట స్థావరాలపై దాడి చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో పేకాటడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడి చేసినట్లు తెలిపారు. ఈదాడిలో ఐదుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

క్రీడా సామగ్రి అందజేత

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు గురువారం 1991–92 చెందిన పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి అందజేశారు. అలాగే 2000–21 బ్యాచ్‌క్ చెందిన పూర్వ విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సాంబశివరావు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సాయిని మహేశ్వర్, పర్వతాల భిక్షపతి, బోడ సారయ్య, సాయిని వానిశ్రీ పాల్గొన్నారు.


క్రీడా సామగ్రిని అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర గ్రామ శివారుల్లో సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో గురువారం సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగిన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు ఎవరైన కనిపిస్తే వారి వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు.


కారును తనిఖీ చేస్తున్న పోలీసులు